

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి


మెదక్


సంగారెడ్డి


సిద్దిపేట

మంగళవారం 10 సెప్టెంబర్ 2024


# సంగారెడ్డి పట్టణం...
# సిద్దిపేట, వరంగల్‌లా అభివృద్ధి చెందాలి

- సంగారెడ్డి పట్టణం పూర్తిస్థాయి అభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందించాలి.
- జిల్లా అధికారులతో సంగారెడ్డి పట్టణ అభివృద్ధి పై మంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష.





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి బీ సంగారెడ్డి పట్టణం సిద్దిపేట, వరంగల్ పట్టణాలలా అభివృద్ధి చెందేలా ప్రణాళికల రూపొందించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. సోమవారం సంగారెడ్డి కలెక్టరేట్లో సమావేశమందిరంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిపి సంగారెడ్డి పట్టణ అభివృద్ధి పై ఆర్ అండ్ బి మున్సిపల్ ఇరిగేషన్ ట్రాన్స్కో తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

వివరాలు 2లో

# ముంపు బాధితులకు...
# ప్రభుత్వం అండగా ఉంటుంది

- భవిష్యత్తులో వరదనీరు ఇళ్లలో కి చేరకుండా చర్యలు.
- సంగారెడ్డి రెవెన్యూ కాలనీ ,శ్రీ చక్ర కాలనీ లను సందర్శించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.
- వరద నీరు కాలనీలోకి రాకుండా చర్యలు చేసి తీసుకోవాలని నీటిపారుదల శాఖ, మున్సిపల్ శాఖ అధికారులకు ఆదేశం.




సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి. బీ. వర్షాల కారణంగా వరద నీరు ఇండ్లలోకి చేరిన సంగారెడ్డి పట్టణంలోని రెవెన్యూ కాలనీ, శ్రీ చక్ర కాలనీలను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తో కలిసి సోమవారం ముంపు ప్రాంతాలను పరిశీలించారు. పట్టణానికి అనుకొని ఉన్న ఎర్రకుంట, చంద్రయ్య కుంటలలో వరద కాలువలు పూడుకపోవడం , అధిక వర్షాలు పడడం, ఎర్రకుంట తూము చిన్నగా ఉండడం కారణంగా వరద నీరు బయటకు వెళ్లలేక, రెవెన్యూ కాలనీ శ్రీ చక్ర కాలనీల లోకి వచ్చింది. దీంతో రెండు కాలనీలలో సుమారు 130 ఇండ్లలోకి వరద నీరు వచ్చి చేరింది. ఈ ప్రాంతాలను మంత్రి , మాజీ ఎమ్మెల్యేలు పరిశీలించారు. భవిష్యత్తులో ఇండ్లలోకి ఇలా వరద నీరు రాకుండా ఉండడం కోసం ఎర్రకుంట, చంద్రయ్య కుంటల వరద కాలువలు పూడిక తీయడంతో పాటు తూములు వెడల్పు చేసి ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ మున్సిపల్ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా కాలనీల ప్రజలతో మంత్రి మాట్లాడారు ప్రజలు అధైర్య పడద్దని ప్రభుత్వం ముంపు బాధితులకు అండగా ఉంటుందని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ నీటిపారుదల శాఖ అధికారులు,మున్సిపల్ అధికారులు సంబంధిత పాల్గొన్నారు.



# రేషన్ బియ్యం...
# అక్రమాలపై చర్యలేవి..!

- మొక్కుబడికి శాంపిల్స్ సేకరణ
- బస్తాల్లో తగ్గుతున్న బియ్యంపై విచారణ చేపట్టని అధికారులు.
- సూర్య కథనంతో అధికారుల దృష్టికి.



వివరాలు 2లో

# ప్రజావాణిలో విజ్ఞప్తులను అధికారులు
# సత్వరమే పరిష్కరించేలా చర్యలు

అధికారులను ఆదేశించిన మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
ప్రజావాణిలో.ప్రజల నుండి 125 అర్జీలను స్వీకరించిన కలెక్టర్ రాహుల్‌రాజ్,



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి . మెదక్ జిల్లా వ్యాప్తంగా ప్రజావాణిలో వచ్చిన విజ్ఞప్తులు, వినతులు, అర్జీలు, సమస్యలను సంబంధిత శాఖల అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.

వివరాలు 2లో

# సంగారెడ్డి పట్టణం...

## సిద్దిపేట, వరంగల్‌లా అభివృద్ధి చెందాలి



**మొదటి పేజీ తరువాయి**

ఈ సందర్భంగా  మంత్రి గారు మాట్లాడారు. హైదరాబాద్ పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న సంగారెడ్డి పట్టణం గత పది సంవత్సరాలలో అభివృద్ధిలో వెనుకబడి పోయిందన్నారు.సంగారెడ్డి పట్టణం,సిద్దిపేట, వరంగల్, సిరిసిల్ల పట్టణాలలా ఎందుకు అభివృద్ధి చెందలేదని అధికారులను ప్రశ్నించారు. సంగారెడ్డి పట్టణం వరంగల్ సిద్దిపేట లవలే అభివృద్ధి చెందేలా అధికారులు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. పట్టణంలో బటర్ ఫ్లై  లైట్లు పార్కులో ఏర్పాటు, పట్టణ సుందరీకరణ, చెరువుల అభివృద్ధి, మినీ ట్యాంక్ బండ్ ల ఏర్పాటు తదితర అభివృద్ధి చెందేలా ప్రణాళికల రూపొందించాలన్నారు. ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రధాన రహదారిపై  బటర్ ఫ్లై , ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. వాటి నిర్వహణను మున్సిపల్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి అన్నారు. పట్టణంలో పచ్చదనం పెంపొందించడం కోసం మున్సిపల్ అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. వర్షాలు భారీ వరదల వల్ల  లోతట్టు ప్రాంతాలు మునిగిపోకుండా ఉండేందుకు నీటి పారుదల శాఖ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పట్టణం పరిధిలోని చెరువులో కుంటలు గుర్తించి వాటి ఎఫ్ టి ఎల్ లో అక్రమ నిర్మాణాలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. వరద నీరు నిల్వ ఉండకుండా వెంటనే వెళ్ళిపోయేలా చెరువులు కుంటల్లో ఉన్న వరద కాలువలకు అవసరమైన మనుమతి పనులు చేపట్టి వరద కాలువలు, నాలాల  పూడిక తీత పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తూముల నుండి నీరు పోయేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ  జిల్లాలోని వివిధ శాఖల అధికారుల తో పాటు, సంగారెడ్డి మాజీ శాసన సభ్యులు జగ్గారెడ్డి  తదితరులు పాల్గొన్నారు.





## సమైక్యతతో ఉత్సవాలను జరుపుకోవాలి: ధార్మిక సేవా సమితి



అందోల్ మేజర్ న్యూస్ : ధార్మిక సేవ సమితి జోగిపేట ఆధ్వర్యంలో సోమవారం వినాయక నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని పట్టణంలోని మండపాలలో భరతమాత, బాలగంగాధర్ తిలక్ చిత్రపటాలు, భజన పాటలు అందజేశారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల విశిష్టతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, సమైక్యతతో పండుగను జరుపుకోవాలని కోరారు. స్వాతంత్రోద్యమ సమయంలో బాలగంగాధర్ తిలక్ భారతీయులను ఏకత్రాటిపైకి తెచ్చేందుకు 1893 వ సంవత్సరంలో ముంబై నగరంలో ఉత్సవాలను ప్రారంభించారని గుర్తు చేశారు. హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు రుద్రారం కరుణేశ్వర్, మోరంగుంపల్లి మణికంత, పోలీస్ శంకర్, పల్లె రమేష్, చిందం కుమార్, ఆకుల నరేష్, పవన్ సాయి, మేదరిపాపయ్య, బీర్ల అనిల్, రామ్ తదితరులు పాల్గొన్నారు.

## నిమజ్జన ఏర్పాట్లలో మున్సిపల్ కమిషనర్ విఫలం

**చీకట్లోనే గణనాథుల నిమజ్జనం**



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో గణేష్ నిమజ్జన ఏర్పాట్లు చేయడంలో మున్సిపల్ కమిషనర్ విఫలమయ్యారని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక మాధవానికుంట వద్ద పలు గణనాథులను నిమజ్జనం చేసేందుకు వచ్చిన ఉత్సవ కమిటీ భక్తులకు అవాంతరాలు ఎదురయ్యాయి. భారీ గణనాథులను భక్తులు చీకట్లోనే నిమజ్జనం చేసేందుకు అష్ట కష్టాలు పడ్డారు. లైట్లు, క్రేన్లు లేకపోవడంతో నిమజ్జన కష్టాలు తప్పలేదు. సీఐ గంగాధర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది ప్రశాంతంగా నిమజ్జనాలు జరిగేలా చర్యలు చేపట్టారు. ఇటీవల మాధవానికుంటను పరిశీలించిన కమిషనర్ నిమజ్జన ఏర్పాట్లు చేయకపోవడంపై సర్వత్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా నిమజ్జన ఏర్పాట్లపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొందని వాపోతున్నారు.ఈ కార్యక్రమంలో  ఎస్సై దశరథ్, స్థానిక పోలీస్ సిబ్బంది, గణేష్ ఉత్సవ కమిటీ భక్తులు పాల్గొన్నారు.

## ఇద్దరు నిందితుల అరెస్ట్



తూప్రాన్, మేజర్ న్యూస్: శివంపేట్ పోలీసు స్టేషన్ పరిధిలో ఒక గుర్తు తెలియని వ్యక్తి  గోమారం గ్రామంలోని గ్రామ పంచాయతీ ఆఫీసు దగ్గర లో అనుమానాస్పధ రీతి లో చనిపోయిన  కేసు వివరాలను ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తి గ్రామపంచాయతీ దగ్గర చనిపోయి ఉన్నాడని, గోమారం గ్రామ సెక్రెటరీ మన్నే కృష్ణ ఈనెల ఐదు నాడు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తు లో  అట్టి గుర్తు తెలియని వ్యక్తి ని తేదీ ఈనెల 4 నాడు రాత్రి  సమయం లో గోమారం గ్రామానికి చెందిన 1. గంగిరెడ్డి తిరుపతి రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి, 2. పందిముక్కుల మణికంట  గౌడ్ అనే ఇద్దరు గోమారం చౌరస్తా లోని బస్ స్టాండ్ వద్ద ఉన్న వ్యక్తిని చూసి దొంగ అని బావించి చేతులతో ఇష్టం వచ్చినట్లు కొట్టి తన్ని గాయపర్చగ అట్టి దెబ్బలకి అట్టి వ్యక్తి మరణించినారని తెలిసింది. ఆ ఇద్దరు వ్యక్తులని ఈ రోజు పోలీసు కస్టడీ కి తీసుకొని విచారించగ వారు తమ నేరాన్ని ఒప్పుకోగా నిందితుల ను అరెస్ట్ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటరెడ్డి సిఐ రంగాకృష్ణ, శివ్వంపేట, ఎస్సై మైపాల్ రెడ్డి,ఎస్సై శివానందం, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజావాణిలో విజ్ఞప్తులను అధికారులు సత్వరమే పరిష్కరించేలా చర్యలు

సోమవారం జిల్లా కలెక్టరేట్?లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించగా కలెక్టర్? రాహుల్? రాజ్? స్వయంగా ప్రజల నుంచి మొత్తం  125  దరఖాస్తులు రాగా..అందులో రైతు రుణమాఫీకి సంబంధించి 40 , ధరణికి సంబంధించి.-30, పింఛన్లకు సంబంధించిన -04,  రెండు పడకల గదుల ఇండ్ల కొరకు 08, ఇతరత్రా 43 దరఖాస్తులు  వచ్చాయని వివరించారు.

ఈ మేరకు కలెక్టర్? రాహుల్? రాజ్? స్వయంగా ఒక్కోదానిని పరిశీలించి సంబంధిత అధికారులకు వాటిని అక్కడే అందచేసి ప్రభుత్వ నియమ నిబంధన మేరకు పరిష్కరించాల్సిందిగా సూచించారు. ప్రజావాణి సమస్యలను పరిష్కరించే విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించాదని...ఆర్జీలు అందచేసిన వారు తిరిగి రెండోసారి రాకుండా సమస్యలను పరిష్కరించాల్సిందిగా తెలిపారు. దీంతో పాటు సమస్యల పరిష్కారానికి వీలులేనట్లయితే తదుపరి చర్యల కోసం వారికి అర్థమయ్యే విధంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్? అధికారులకు వివరించారు.ఈ  కార్యక్రమంలో జిల్లా అడిషనల్? కలెక్టర్? వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ ,సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం... అక్రమాలపై చర్యలేవి..!

**మొదటి పేజీ తరువాయి** అల్లాదుర్గం, మేజర్‌న్యూస్: రేషన్ దుకాణాదారులకు పంపిణీ చేసే గోదాం నిర్వహకుడి బాగోతాన్ని సూర్య దినపత్రికి బట్టబయలు చేసింది. ఉన్నతాధికారులు స్పందించినా.. మొక్కుబడిగా శాంపిల్స్ సేకరించి చేతులు దులుపుకున్నారు. అసలు విషయాన్ని పట్టించుకోకుండా వెళ్లిపోవడం పట్ల అధికారుల తీరుపై డీలర్లు, ప్రజలు మండిపడుతున్నారు. అల్లాదుర్గం మండలానికి పెద్ద శంకరంపేట గోదాం నిర్వహకుడు దత్తు రెడ్డి రేషన్ బియ్యాన్ని సరఫరా చేస్తారు. గత కొన్ని నెలలుగా రేషన్ దుకాణాలకు నాణ్యత లేని బియ్యం, నాణ్యత ఉంటే కిలోల కొద్దీ తక్కువ రావడాన్ని డీలర్లు గమనించారు. నాణ్యత లేని బియ్యాన్ని ఆదివారం మండలంలోని రాంపూర్ గ్రామంలో డీలర్ సరఫరా చేస్తుంటే లబ్దిదారులు తీసుకోమంటూ దుకాణం ముందే నిరసన వ్యక్తం చేశారు. ఈ విషయం సూర్య దినపత్రిక దృష్టికి రావడంతో రేషన్ బియ్యం సరఫరాలో అక్రమాలు అనే శీర్షికతో కథనాన్ని సోమవారం ప్రచురించింది. దీంతో జిల్లా పౌరసరఫరాల శాఖ ఉన్నతాధికారులు స్పందించారు. క్వాలిటీ కంట్రోల్ టెక్నికల్ అసిస్టెంట్ ప్రశాంత్ రేషన్ దుకాణాన్ని సందర్శించి బియ్యాన్ని పరిశీలించి శాంపుల్స్ సేకరించారు. ఈ శాంపిల్స్‌ను ల్యాబ్‌కి పంపించి నాణ్యతను పరిశీలిస్తామని ఏమైనా మార్పులు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. కానీ గోదాం నిర్వహకుడు రెండు రకాలుగా డీలర్లకు బియ్యాన్ని సరఫరా చేస్తున్న విషయంపై ఎలాంటి విచారణ చేపట్టలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. నిర్వహకుడు నాణ్యతతో ఉన్న బస్తాలను సరఫరా చేస్తే.. అందులో బస్తాకు కొన్ని కిలోలు తక్కవు వస్తాయని, తూకం వేసుకొని పక్కాగా తీసుకొస్తే అందులో నాసిరకం వస్తాయని కొంత మంది డీలర్లు ఆరోపిస్తున్నారు. గోదాం నిర్వహకుడే పథకం ప్రకారం పంపిణీలో అక్రమాలకు పాల్పడుతూ, డీలర్లు, అధికారులను తప్పుతోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నాడని, అందరికీ ఓకే విధంగా పంపిణీ చేసేలా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మండలంలోని అన్ని రేషన్ దుకాణాలు, గోదాంపై సమగ్రంగా విచారణ చేపడితే అక్రమాలు బయటపడుతాయని చెబుతున్నారు. ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి పేదలకు నాణ్యమైన బియ్యం అందేలా చూస్తారో.. లేదో వేచి చూడాల్సిందే.

# చిన్న వయస్సులో నడుం నొప్పి

- కండరాల బలం ఎంతో చూసుకోవడం ముఖ్యం,
- కిమ్స్ ఆస్పత్రిలో ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం,
- పలువర్గాల ప్రజలకు అవగాహన కల్పించిన వైద్యులు





హైదరాబాద్, మేజర్ న్యూస్: మన దేశంలో దాదాపు ప్రతి 13 మందిలో ఒకరు నడుం నొప్పితో బాధపడుతున్నారు. పెద్దగా చెప్పుకోదడిన కారణాలు ఏమీ లేకుండానే దాదాపు 90% మందికి ఈ సమస్య వస్తోంది. అయితే, దీన్ని పూర్తిగా నియంత్రించుకోవచ్చు. చిన్న చిన్న పరిష్కారాలతోనే మనల్ని ఎంతగానో బాధించే నడుం నొప్పి నుంచి ఉపశమనం పొందొచ్చని కిమ్స్ ఆస్పత్రిలో న్యూరో రీహాబిలిటేషన్ విభాగానికి చెందిన డాక్టర్ అజయ్ కుమార్ మిద్దె, డాక్టర్ సిద్ధార్థ్ ఘంటాయత్ తెలిపారు. ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా ఆస్పత్రి ప్రాంగణంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పలు వర్గాలకు చెందిన ప్రజలకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో వైద్యులు మాట్లాడారు. ప్రతి సంవత్సరంలాగే ఈ సంవత్సరం నిర్వహించే ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవంలో బ్యాక్ పెయిన్ అనేదాన్ని థీమ్‌గా తీసుకున్నారు. ఈ నడుం నొప్పిని మనం పూర్తిగా నివారించుకోవచ్చు .ఇందుకోసం ముందుగా మన కండరాలు ఎంత బలంగా ఉన్నాయో, వాటి సామర్థ్యం ఎంతో పరీక్షించుకోవాలి. ఇందుకోసం కిమ్స్ ఆస్పత్రిలో కొన్ని సులభమైన పరీక్షలు ఉన్నాయి. ప్రధానంగా నడుం కండరాలు, పొట్ట కండరాలు, పొత్తికడుపు కండరాలు, ట్రంక్ సైడ్ కండరాలు పరీక్షిస్తాం. ఇవి చాలా తక్కువ ఖర్చుతో, అతి తక్కువ సమయం లో అయిపోయే పరీక్షలు. సుమారు వంద మంది వాలంటీర్లకు ముందుగా ఈ పరీక్షలు చేసి, వారి కండరాల సామర్థ్యం, బలం పరీక్షించాం. దానికి తగినట్లుగా ఫిజియోథెరపీ చికిత్సలు చేస్తే.. వారి నడుం నొప్పి పూర్తిగా తగ్గింది. ఈ పరీక్షలు అవసరాన్ని బట్టి ప్రతి మూడు నుంచి ఆరు నెలలకు ఒకసారి చేయించుకోవచ్చు. 10 నుంచి 50 ఏళ్ల వరకు ఉన్నవారికి ఒకరకం, 50 ఏళ్లు దాటినవారికి మరో రకం పరీక్షలు చేస్తాం. కుర్చీలో అదేపనిగా కూర్చుంటే..రోజుకు 8 నుంచి 10 గంటల పాటు కదలకుండా కుర్చీలోనే కూర్చుని ఉద్యోగం చేసేవారు ఇటీవలి కాలంలో ఎక్కువగా నడుం నొప్పితో బాధపడుతున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, బ్యాంకర్లు, ఇతరులు ఇలాంటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఒకప్పుడు 50-60 ఏళ్లు దాటినవారికే నడుం నొప్పి వచ్చేది. కానీ ఇప్పుడు 25 ఏళ్ల వయస్సు వారు కూడా ఈ సమస్యతో వస్తున్నారు. చాలా మంది బియ్యం బస్తాలు, వాటర్ క్యాన్లు, పెద్ద మొత్తంలో సరుకులు తీసుకొస్తుంటారు. వాటిని మోసేటప్పుడు కూడా కొందరికి నడుం పట్టేసినట్లు, నొప్పి పుట్టడం ఉంటుంది. నిజానికి కండరాలకు తగినంత బలం ఉంటే ఇది సమస్య కానే కాదు. అలాగే ఎక్కువ దూరం కూర్చుని ప్రయాణించేట ప్పుడు కూర్చునే విధానం కూడా కూడా చాలా ముఖ్యం. సరగా కూర్చుంటే నడుం మీద భారం తక్కువగా పడుతుంది. అలాగే రోడ్ల మీద గోతులు కూడా సమస్యను తెచ్చిపెడుతున్నాయి. వీటన్నింటికీ మన కండరాల బలం, సామర్థ్యమే ఏకైక పరిష్కారం దాన్ని తెలుసుకుని, తగిన చికిత్సలు తీసుకుంటే నడుం నొప్పి లేని నాణ్యమైన జీవితం గడపొచ్చని డాక్టర్ అజయ్ కుమార్ మిద్దె,డాక్టర్ సిద్ధార్థ్ ఘంటాయత్ చెప్పారు.

## జైనూరు గిరిజన అత్యాచార బాధితురాలికి సంఘీభావం తెలిపిన బిజేపి లీగల్ సెల్ టీమ్ సభ్యులు

- రాష్ట్రం నలుమూలల నుండి భారీగా తరలి వచ్చిన న్యాయవాద సభ్యులు
- ఓటు బ్యాంకు రాజకీయాలు కోసమే అధికార కాంగ్రెస్ పార్టీ , ఇతర నేతల మౌనం
- బాధిత గిరిజన మహిళ కుటుంబానికి అన్నివిధాలుగా అండగా నిలబడతాం
- నిందితుడికి కఠినంగా శిక్ష పడేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి



సోమాజిగూడ /మేజర్ న్యూస్:ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ సమీపంలో ఆదివాసీ గిరిజన మహిళ పై జరిగిన అత్యాచారాన్ని ఖండిస్తూ , బాధితురాలి కుటుంబానికి సంఘీభావాన్ని తెలిపేందుకు బీజేపీ లీగల్ సెల్ టీమ్ సభ్యులు గోకుల్ రామారావు ఆద్వర్యం లో రాష్ట్రం నలుమూలల నుంచి తరలి వెళ్ళారు. ఈ దాడి విషయం లో అధికార పార్టీ నాయకులు కానీ, కమ్యునిస్ట్ పార్టీల నేతలు కానీ ఎలాంటి ఖండనలు చేయలేదని ఆరోపించారు. నిందితుడు ముస్లిం సామాజిక వర్గానికి చెందినవారు కావడం వల్లే అధికార పార్టీ నాయకులు కానీ కమ్యునిస్ట్ పార్టీల నేతలు కానీ ఎలాంటి ఖండనలు చేయలేదని, వారికి గిరిజనుల పట్ల ఎలాంటి ప్రేమ లేదని అన్నారు. భారతీయ జనతా పార్టీ కి మాత్రమే హిందువుల పట్ల సమాజం లోని అన్ని వర్గాల పట్ల ఒకే భావన కలిగి వుంటుందని అన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలు కోసమే అధికార , కమ్యునిస్ట్ ,బి.అర్.ఎస్ పార్టీ ల నేతలు మౌనంగా ఉన్నారని ఆరోపించారు. బాధిత మహిళ కుటుంబానికి అన్నివిధాలుగా అండగా నిలవాల్సిన సమయం ఇదని , తాము వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపేందుకు వచ్చామని తెలిపారు. గిరిజన మహిళ పై అత్యాచారం చేసి ఆ తర్వాత ఆమెను హత్య చేసేందుకు ప్రయత్నం చేసిన నిందితుడికి కఠినంగా శిక్ష పడేలా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.లీగల్ టిం లో న్యాయవాదులు ఆంటోని రెడ్డి, సుంకరి జనార్ధన్ గౌడ్ , గంపా వెంకటేశం , శ్రీకాంత్ గౌడ్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాలకు చెందాల్సిన పన్ను వాటా సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలి

## ఆప్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ విజ్ఞప్తి




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : 16వ ఫైనాన్స్ కమిషన్ రాష్ట్రానికి విచ్చేసి అన్ని జాతీయ రాజకీయ పార్టీల అభిప్రాయాలు, సలహాలు, సూచనలు కోరింది. ఇందులో భాగంగా పార్టీ కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్, బుర్రరాములు గౌడ్ కోర్ కమిటీ సభ్యులు అహమ్మద్ అబ్బాస్ ఆహసన్ లు సోమవారం ప్రజాభవన్ లో హాజరై తమ సూచనలు సూచనలు 16 వ ఫైనాన్స్ కమీషన్ కు రాత పూర్వకంగా అందజేశారు. సెస్‌లు మరియు సర్‌ఛార్జ్‌లు డివిజిబుల్ పూల్‌లో భాగంగా ఉండాలనీ కోరారు. అధిక పన్ను చెల్లించే రాష్ట్రం అత్యధిక వాటాను పొందాలి, షేర్ నిబంధనలలో మార్పులు అవసరమన్నారు. హారిజాంటల్ డెవల్యూషన్ ఈక్విటీ ఫార్ములాను సవరించాలనీ తెలిపారు. అందుబాటులో ఉన్న రికార్డుల ప్రకారం దక్షిణ భారతదేశంలోని రాష్ట్రాల నుంచి అత్యధిక పన్నులు వసూలు చేస్తున్నారు. రాష్ట్రలు పన్ను వసూలు ఆధారంగా వాటాను సృష్టించండి.రాష్ట్రాలకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ షేర్ బదిలీ చేయాలన్నారు.గ్రాంట్స్-ఇన్-ఎయిడ్ అనేది రాష్ట్రాలకు సహాయం చేయడం, రాబడి ఖాతాలో ఖర్చులు మరియు రసీదుల మధ్య అంతరాన్ని తగ్గించడం. గ్రామీణ మరియు పట్టణ స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేసే ఉద్దేశ్యంతో స్థానిక సంస్థలకు గ్రాంట్లు ఇవ్వడం జరగాలి. కానీ మా పరిశీలనలో ఇది అమలు చేయబడలేదు. మన తెలంగాణ ప్రభుత్వానికి గ్రాంట్-ఇన్-ఎయిడ్ ఫండ్ సరిగ్గా రాలేదు. కానీ బిజెపి పాలిత రాష్ట్రాలకు గ్రాంట్-ఇన్-ఎయిడ్ నిధులు ఆశించిన దానికంటే ఎక్కువ వచ్చాయి. 16వ ఆర్థిక సంఘంలో ఇలాంటివి పునరావృతం కాకూడదని కోరుతున్నాం.కేంద్రం పాలిత, ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల మధ్య వివక్ష వుండకూడదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొర్ కమిటీ మెంబర్ అహమ్మద్ అబ్బాస్ అహసన్ , మహిళా అధ్యక్షురాలు హేమ జిల్లోజు తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి: కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మౌలాలి, మేజర్ న్యూస్: విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని వినాయక్ నగర్ కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి ఆకాంక్షించారు. సోమవారం ఆమె, డివిజన్ పరిధిలోని ధీన్ దయాళ్ నగర్ లో గణ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించారు.అనంతరం వినాయక్ నగర్ లైన్ నంబర్-24 లో స్థానికు యువకులు ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని దర్శించుకొన్నారు. ఆయా మండపాలలో ప్రత్యేక పూజకు హజరైన కార్పొరేటర్ ను, ఉత్సవ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# మురళీ ముకుంద్ సభ్యత్వం పునరుద్ధరణ



సోమాజిగూడ/మేజర్ న్యూస్ : ది జూబ్లిహిల్స్ హిల్స్ కో-అపరేటీవ్ హౌజింగ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ లో మాజీ కార్యదర్శి ఏ. మురళీ ముకుంద్ ప్రాధమిక సభ్యత్వం కోర్ట్ తీర్పుమేరకు పునరుద్ధరణ అయింది. ట్రిబ్యునల్ కేసు నెంబర్ 10 ఆఫ్ 2023లో 20.06.2024 న స్పష్టమైన అదేశాలు జారీ అయ్యాయి.ఆ మేరకు మురళీముకుంద్ ప్రాధమిక సభ్యత్వం తిరిగి కల్పిస్తున్నట్లు ది జూబ్లిహిల్స్ హిల్స్ కో-అపరేటీవ్ హౌజింగ్ బిల్డింగ్ సొసైటీ పాలక మండలి 29. 08.2024 న నిర్ణయం తీసుకుని ఉత్తర్వులు జారీ చేశారు. గత ఏడాది 02-04-2023 న జనరల్ బాడీ మీటింగ్ లో తీవ్ర అరోపణలు చేస్తూ మురళీముకుంద్ సభ్యత్వాన్ని రద్దు చేశారు. ఆ సమావేశంలోని జరిగిన తీర్మాణాన్ని సవాలు చేస్తూ కో-ఆపరేటివ్ ట్రిబునల్ లో పిటిషన్ దాఖలు చేశారు మురళీ ముకుంద్. దీనిపై జనరల్ బాడీ తీసుకున్న నిర్ణయాన్ని తప్పుపడుతూ కోపరేటీవ్ ట్రిబ్యునల్ మురళీముకుంద్ పిటిషన్ పై ఉత్తర్వులు జారీ చేశారు. ఆ తీర్పు అమలు చేసి తన సభ్యత్వం పునరుద్ధించినకు ది జూబ్లిహిల్స్ కో-అపరేటివ్ హౌజింగ్ బిల్డింగ్ సొసైటీ పాలకమండలికి మురళీముకుంద్ ధన్యవాదాలు తెలిపారు .

# సత్తయ్య గౌడ్ మెమోరియల్ అవార్డులు..

ముషీరాబాద్/ రవీంద్ర భారతి మేజర్ న్యూస్ :పొన్నం సత్తయ్య గౌడ్ 3 వ మెమోరియల్ అవార్డు ఎంపికైన ప్రముఖ సినిగేయ రచయిత ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ , బలగం ఫేం కొమురమ్మ ,మొగిలయ్య లు.ఈనెల 13 న రవీంద్ర భారతి వేదికగా సాయంత్రం 6 గంటలకు అట్టహాసంగా అవార్డుల ప్రధానోత్సవం వుంటుంది.రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ జ్ఞాపకార్థం వారి సోదరులు కుటుంబ సభ్యులు ప్రతి సంవత్సరం రచయితలకు , కళాకారులకు అందించే పొన్నం సత్తయ్య గౌడ్ మెమోరియల్ అవార్డు -2024 సంవత్సరానికి గాను ప్రముఖ రచయిత కళాకారులను ఎంపిక చేయడానికి జ్యూరి కమిటీ సమావేశం అయింది.జ్యూరి కమిటీ కన్వీనర్ పొన్నం రవిచంద్ర అధ్యక్షతన జరిగిన సమావేశంలో కమిటీ సభ్యులు సీనియర్ పాత్రికేయులు, మాజీ కేంద్ర సమాచార శాఖ కమిషనర్ మాడ భూషి శ్రీధర్ ,ప్రముఖ సీనియర్ జర్నలిస్టు దిలీప్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరికృష్ణ , రచయిత్రి ఐనంపూడి శ్రీ లక్ష్మీ లు సమావేశంలో పాల్గొన్నారు...ప్రతి సంవత్సరం పొన్నం సత్తయ్య గౌడ్ మెమోరియల్ అవార్డు ఇస్తున్న మాదిరి ఈసారి కూడా కమిటీ పలువురు రచయితలు , కళాకారుల పేర్లను పరిశీలించింది. ఫైనల్ గా రచయితల విభాగంలో ప్రముఖ రచయిత ,ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ ,కళాకారుల విభాగంలో బలగం ఫేం కొమురమ్మ మొగిలయ్యా లను అవార్డు గ్రహీతలు గా ఎంపిక చేశారు.. ఎంపిక చేసిన పేర్లతో కూడిన పత్రాన్ని కమిటీ సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్ కి అందజేశారు. అవార్డు గ్రహీతలకు ఒక్కొకరికి 51 వేల రూపాయల నగదు , మెమొంటో తో సత్కరించ బడుతుందని కమిటీ కన్వీనర్ పొన్నం రవిచంద్ర తెలిపారు.అవార్డు గ్రహీతలకు ఈనెల 13 న పొన్నం సత్తయ్య గౌడ్ గారి 13 వ వర్ధంతి సందర్భంగా రవీంద్ర భారతిలో సాయంత్రం 6 గంటలకు అవార్డులను ప్రధానం చేయనున్నారు.. అవార్డుల ప్రధా నోత్స వానికి ముఖ్య అతిథిగా శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విశిష్ట అతిధులుగా ఎక్సైజ్ అండ్ సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ,రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరుకానున్నారు.గతంలో పొన్నం సత్తయ్య మెమోరియల్ అవార్డులో ప్రథమ సంవత్సరంలో రచయిత విభాగంలో నాళేశ్వరం శంకర్ ,కళాకారుల విభాగంలో ఒగ్గు కథ ధర్మయ్య లు ,ద్వితీయ సంవత్సరం రచయిత విభాగంలో నెలిమాల భాస్కర్ ,కళాకారుల విభాగంలో ప్రముఖ గాయని విమలక్క ఈ అవార్డులను అందు కున్నారు. ఈసారి రవీంద్ర భారతిలో పొన్నం సత్తయ్య గౌడ్ వర్ధంతి సందర్భంగా సాయంత్రం 6 గంటలకు జరిగే కార్యక్రమం కోసం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసినట్లు కన్వీనర్ పొన్నం రవిచంద్ర పేర్కొన్నారు.కార్యక్రమంలో రచయితలు కళాకారులు ,మేదావులు పాల్గొన నున్నారు..

# తెలుగు సాహితీ రంగానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు మరవలేనివి

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి బీ తెలుగు సాహితీ రంగానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. కాళోజి110 జయంతిని పురస్కరించుకుని సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లతో కలిసి ఆయన పాల్గొన్నారు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కాళోజి చిత్ర



పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి జయంతిని ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించినట్లు తెలిపారు.
,తెలంగాణ ప్రాంతంలోని ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన దార్శనీకుడు కాళోజీ నారాయణ రావు అని, తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేయడంతో పాటు తన కవితల ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడుగా అభివర్ణించారు. భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ తో సన్మానింప బడిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు. కాళోజి నారాయణరావు స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు. తెలంగాణ భాష, యాస వేళాకోళానికి గురైతే బాధపడి, ప్రత్యేక తెలంగాణను సమర్ధించి పోరాటం చేశారన్నారు. కాళోజి గొప్ప మానవతావాది, వైతాళికుడని, స్వచ్ఛమైన మనిషి అని కొనియాడారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్ ముఖ్య ప్రణాళిక అధికారి మాన్య తెలంగాణ రచయితల సంఘం మెదక్ జిల్లాఅధ్యక్షురాలు కవిత, సెక్రెటరీ సంతోష్,అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక చవితి పండుగ వేడుకలు

## మండల కేంద్రంలో కొలువుదీరిన భారీ వినాయకుడు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని నిజాంపేట ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ పురోహితులు వేలేటి రామ్మోహన్ శర్మ,ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ యువకులందరూ కలిసి వినాయక నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీ వినాయకుని గ్రామ నడిబొడ్డున ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఆ స్వామివారి కృపాకటాక్షాలతో గ్రామా



మండల ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని వేడుకున్నామన్నారు. గ్రామంలోని యువకులందరూ గణపతులు ఏర్పాటు చేసుకొని హిందుత్వాన్ని పెంపొందించాలన్నారు. ఆదివారం రెండో రోజు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన భారీ గణనాథునికి స్థానిక ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఎస్ఐ దంపతులను ఉత్సవ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విస్తీర్ణ అధికారుల బదిలీ






రామాయంపేట మేజర్ న్యూస్ : రామయంపేట వ్యవసాయ విస్తీర్ణాధికారిగా ప్రవీణ్, అక్కన్నపేట వ్యవసాయ విస్తీర్ణాధికారిగా శ్రీనివాస్, కాట్రియాల వ్యవసాయ విస్తీర్ణాధికారిగా సందీప్, రాయిలాపూర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారిగా సాయి కృష్ణ ఈరోజు బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన బదిలీలో భాగంగా నలుగురు వ్యవసాయ విస్తీర్ణాధికారులు రామాయంపేట మండలంలో వివిధ క్లస్టర్లలో బాధ్యతలు చేపట్టారు వ్యవసాయ విస్తీర్ణ అధికారులందరూ ఆయా క్లస్టర్ పరిధిలో వ్యవసాయ శాఖ ద్వారా అందే అటువంటి వివిధ పథకాలను రైతులకు చేరవేసే విధంగా కృషి చేయాలని వ్యవసాయ విస్తీర్ణ అధికారులను ఆదేశించారు.

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



రామయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండలం పరిధిలోని రాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కాళోజి జయంతి సందర్భంగా తెలుగు భాషోపాధ్యాయులు యాడవరం చంద్రకాంత్ గౌడ్ గారి ఆధ్వర్యంలో తెలంగాణ తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పద్య పఠన పోటీలు ,ఒక నిమిషం తెలుగులో మాట్లాడడం ,ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పద్మారెడ్డి గారు తెలిపారు. ఈ సందర్భంగా కాళోజి తెలంగాణ భాషకు చేసిన సేవలను ఆయన కొనియాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరయ్య, అర్జున్, శ్రీమతి సుకన్య, నరేష్, కుమారస్వామిలు పాల్గొన్నారు.

# వివేకానంద విద్యాలయంలో కొలువైన పర్యావరణహిత మట్టి గణపతి



రామాయంపేట మేజర్ న్యూస్ : రామాయంపేట పట్టణంలోని వివేకానంద విద్యాలయంలో వినాయక చవితి పండుగను పురస్కరించుకొని పర్యావరణహిత మట్టి గణపతిని ప్రతిష్టించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ రామ్ కుమార్ మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసే విగ్రహాల వల్ల పర్యావరణానికి జరిగే నష్టాలను వివరిస్తూ మట్టితో తయారు చేసే విగ్రహాల వల్ల ఉపయోగాలను విద్యార్థులకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు

# నర్సింలు కుటుంబానికి ఆర్థిక సాయం



రామాయంపేట మేజర్ న్యూస్ : రామయంపేట్ మండలం రాయిలాపూర్ గ్రామానికి చెందిన చాకలి నర్సింలు ఆదివారం రాత్రి మరణించడం జరిగింది. ఇది తెలుసుకున్న అదే గ్రామానికి చెందిన గట్టు ప్రశాంత్ మృతుడి కుటుంబానికి 4000 రూపాయలు ఆర్థిక సాయం చేశాడు ఆర్థిక సాయం చేసినందుకు గట్టు ప్రశాంత్ కు రుణపడి ఉంటామని వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఆయనతోపాటు చాకలి రామచంద్రము ఆశోక్ శ్రీశైలం యదగిరి నారాయణ జిన్న దిలిప్ మరియు గ్రామ ప్రజలు ఉన్నారు.

# మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయ పరిపాలన గణపతికి ఘనంగా పూజలు అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి : వినాయక చవితి నవరాత్రులు సందర్భంగా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన పరిపాలన గణనాథుడికి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు విశేష పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గణనాథుని ఆశీస్సులతో జిల్లా పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగరాజు గౌడ్, ఏడి మైన్స్ ప్రవీణ్ రెడ్డి, ఇరిగేషన్ ఈ.ఈ శ్రీనివాసరావు, మైనారిటీ సంక్షేమ అధికారి జామలా నాయక్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు



మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్. తెలంగాణ భాష యాస సాహిత్యానికి సంకేతంగా నిలిచిన మహోన్నత వ్యక్తి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు మెదక్ జిల్లా హవేలీ గణపురం మండలం కూచన్పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు కవి కాళోజీ నారాయణరావు తెలంగాణ సాహిత్యాలను తెలంగాణ యాస భాషలో రూపొందించి భావితరాలకు మార్గదర్శకంగా నిలిచారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుమోహన్ కొనియాడారు నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు కవి సాహిత్యం తో పాటు తెలంగాణ ఉద్యమకారునిగా ఎంతోమందికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు ప్రజల భావాలను బాధలను గ్రామీణ ప్రాంత స్థితిగతులను జానపద కళలను తన రచనల ద్వారా సమాజానికి అందించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు ఉర్దూ హిందీ మరాఠీ తెలుగు ప్రజల మనోభావాలకు అనుగుణంగా కవితలు రాశారని అన్నారు ప్రతి విద్యార్థి ప్రాథమిక స్థాయి నుండి పుస్తకపటనంపై ఆసక్తి చూపాలని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివకుమార్ ఎల్లం రాజు శివరాజ్ సుకన్య శ్రీనివాస్ మల్లారెడ్డి రాజేందర్ కొండల్రెడ్డి భరత్ శశి కుమార్ గంగమ్మని కృష్ణవేణి సందీప్ సంతోషి సందీప్ రెడ్డి వినోద్ లు పాల్గొన్నారు

# కారు, బైక్ ఢీ.. ఒకరు మృతి



పాపన్నపేట మేజర్ న్యూస్: కారు బైక్ ఢీకొని ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఎల్లాపూర్ శివారులో చోటుచేసుకుంది.ఎస్సై శ్రీనివాస్ గౌడ్, కుటుంబీకుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.హవేలీ ఘనపూర్ మండల పరిధిలోని చౌట్లపల్లి గ్రామానికి చీమల గణేష్ (28) ప్రైవేటు వాచ్ మెన్ గా పనిచేస్తున్నాడు.ఆదివారం సాయంత్రం లక్ష్మీ నగర్ ఐసీఐసీఐ బ్యాంక్ వద్ద వాచ్ మెన్ విధులు నిర్వహించేందుకు ద్విచక్ర వాహనంపై వస్తున్న క్రమంలో ఏడుపాయల కమాన్ వైపు నుండి మెదక్ వెళుతున్న కారు ఎల్లాపూర్ శివారులో ఎదురుగా ఢీ కొనడంతో ద్విచక్ర వాహనం పై ఉన్న గణేష్ కింద పడి తీవ్ర గాయలయ్యాయి.స్థానికులు గమనించి వెంటనే పాపన్నపేట పోలీసులకు సమాచారం అందించారు.పోలీసులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుండి మెరుగైన చికిత్స కోసం గాంధీకి తరలిస్తుండగా అర్ధరాత్రి సమయంలో మార్గమధ్యలో మృతి చెందాడు.మృతుడి తండ్రి సిద్దయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# రైతు రుణమాఫీ కై కుటుంబ నిర్ధారణ కార్యక్రమం

## మండల వ్యవసాయ అధికారి సోమలింగారెడ్డి



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రం లో సోమవారం రుణమాఫీ కై కుటుంబ సభ్యుల నిర్ధారణకు ధరాఖాస్తులను సేకరిస్తున్నామని మండల వ్యవసాయ అదికారి సోమలింగారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 2 లక్షల రుణమాఫీ చేయడానికి రేషన్ కార్డు లేని వారి వద్ద నుంచి కుటుంబ సభ్యుల ఆదార్ కార్డు,బ్యాంక్ అకౌంట్, పట్టా పుస్తకాలతో కుటుంబ సభ్యుల నిర్ధారణకు ధరాఖాస్తు చేసుకోవాలని మండలంలో వందమంది రైతుల కుటుంబ సభ్యులు నిర్ధారణ చేసుకోవలసిగా ఉందని వారిని త్వరితగతిన చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వ్యసాయ విస్తరణాదికారి రాజు,గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మెజర్ న్యూస్ : నారాయణఖేడ్ నియోజకవర్గం మండల పరిధిలోని కిషన్ నాయక్ తండకు చెందిన రత్న బాయ్ కి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధితుడికి సోమవారం అందజేసిన ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి మరియు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రుల్లో విషాదం విద్యుత్ షాక్‌తో సఫాయి కార్మికుడు మృతి



మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్ : గణేష్ నవరాత్రుల్లో అపసరుద్దు దొర్లింది మండపం వద్ద శుభ్రం చేసే పారిశుద్ధ్య కార్మికుడు విద్యుత్ షాక్తో మృత్యువాత పడ్డాడు ఈ విషాదకర ఘటన మెదక్ జిల్లా హవేలీ ఘనాపురం మండలం రాజుపేట లో సోమవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది గ్రామంలో నిర్వహిస్తున్న గణేష్ మండపం వద్ద ప్రతిరోజు మాదిరిగానే ఉదయం శుభ్రం చేసేందుకు వెళ్లిన కార్మికుడు పోచయ్య 60 శుభ్రం చేస్తున్నాడు ఈ క్రమంలో అక్కడ సౌండ్ బాక్స్ లకు ఏర్పాటుచేసిన విద్యుత్ తీగలు తేలి ఉండడంతో ఆ తీగలు తగిలి పోచయ్య అక్కడికక్కడే మృతి చెందాడు విషయం తెలుసుకున్న నిర్వాహకులు ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించగా పోచే అప్పటికే మృతి చెందాడు కారణాలను పరిశీలిస్తున్నారు బాధితుడు కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు

# పాఠశాలలో కిటికీలను ధ్వంసం చేసిన గుర్తు తెలియని వ్యక్తులు



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల పరిధిలోని వెంకటపూర్ (కె)గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో గుర్తుతెలియని వ్యక్తులు స్కూల్ కిటికీలను బండలను ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వినాయక చవితి పండుగ సందర్భంగా రెండు రోజులు స్కూలుకు బంద్ రావడంతో గుర్తుతెలియని వ్యక్తులు స్కూల్ లో కిటికీలతో పాటు బుక్స్ సామాగ్రిని టైల్స్ బండలను ధ్వంసం చేసి అసాంఘిక కార్యక్రమాలకు చేస్తున్నారని ఆరోపించారు.స్కూల్ లో వస్తువులను ధ్వంసం చేసిన వారిపై వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుచున్నారు.

# రామబాణముకి ప్రత్యేక పూజలు చేసిన కార్పోరేటర్స్ హిందూ ఆదర్శ రెడ్డి





రామచంద్రాపురం మేజర్ న్యూస్ : భారతి నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయ్ కాలనీ లో గల కాన్యక పరమేశ్వరి ఆలయం లో "రామ బాణము" కు ప్రత్యేక పూజలు నిర్వహించిన కార్పొరేటర్ సింధు ఆదర్శ్ రెడ్డి .ఈ రామ బాణము అయోధ్య నివాసి చల్లా శ్రీనివాస శాస్త్రి రామేశ్వరం నుండి అయోధ్య వరకు పాదయాత్రగా తీసుకు వెళుతూ ఊరు వాడలలో భక్తుల దర్శనార్థమై వీలున్న ప్రదేశాల్లో ఉంచుతున్నారు. దానిలో భాగంగా ఇప్పుడు ఆ వెండి కోదండము, బాణం డివిజన్ లోగల కన్యకా పరమేశ్వరి ఆలయం లో భక్తుల దర్శనార్థం తీసుకొని రావడం జరిగింది.ఈ సందర్భంగా శాస్త్రి గారిని అభినందిస్తూ భక్తులందరూ ఈ పవిత్ర అవకాశాన్ని వినియోగించుకొని వచ్చి దర్శనం చేసుకోవాలని కార్పొరేటర్ గారు కోరారు.

# నిజాంపేటలో ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో మాత్రాల పంపిణీ



రామాయంపేట మేజర్ న్యూస్ : నిజాంపేట మండల కేంద్రంలో సోమవారం ఆశ వర్కర్ల ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ సీజన్ వ్యాధులను నేపథ్యంలో మాత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ వర్షాకాలం సీజన్ వ్యాధులను దృష్టిలో పెట్టుకొని గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఆరోగ్య సమస్యలు తెలుసుకొని జ్వరం,సర్ది, కీళ్ల నొప్పులకు మాత్రాలను అందజేశామన్నారు.

## పేద పిల్లలకు మంచి చదువు చెప్పడంవల్ల వారి జీవన ప్రమాణాలు బాగుపడతాయి-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బస్తీలు, మురికివాడ ప్రాంతాల్లోని పేద పిల్లలకు మంచి చదువును చెప్పడంవల్ల వారు బాగా చదివి వారి జీవన ప్రమాణాలు ఎంతో మెరుగుపడతాయని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పాఠశాలల్లో ఎఫ్.ఎల్.ఎన్.యాప్‌లో విద్యార్థుల హాజరు శాతం ఈ వారం పెంచిన 10 పాఠశాలల ప్రధానోపాధ్యాయులతోకల్సి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "కాఫీ విత్ కలెక్టర్" కార్యక్రమంలో డి.ఈ.ఓ. ఆర్. రోహిణితోకల్సి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. హైదరాబాద్ జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల్లో అత్యధికంగా హాజరు శాతం పెంపొందించినందుకు స్వయంగా కలెక్టర్,అట్టి ఉపాధ్యాయులను పిలిపించి వారితో ప్రత్యేకంగాకల్సి కాఫీ సేవించారు. పాఠశాలల్లో హాజరు శాతంపెంచడంతోపాటు పిల్లలకు నాణ్యమైన విద్యా బోధన జరిగేలా ప్రధానోపాధ్యాయును ప్రొత్సహించేందుకు కాఫీ విత్ కలెక్టర్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. ఉపాధ్యాయులు పిల్లలతో అనుబంధం పెంచుకుని వారికి మంచి భవిష్యత్తును ఇవ్వాలన్నారు. ఈ వారం పాఠశాలల్లో హాజరు శాతం బాగా పెంచిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా. శాంత రాథోడఉమారాణి,మహ్మద్ ముజ్తబ లీ, జి. సుజాత, పెర్సీ, కె. గీత, జి. రంగనాథ్,కె. విష్ణువర్ధన్‌రెడ్డి,వందన శర్మ,ఎం.డి.అంజద్ అలీ ఖాతిబ్‌ల పనితీరు చాలా బాగుందని ప్రశంసిస్తూ,హాజరు శాతం మరింత పెరిగేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఈ.ఓ. ఆర్. రోహిణితోపాటు పది పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి : ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్





జీడిమెట్ల మేజర్ న్యూస్ : విద్యార్థుల్లో దాగిఉన్న సృాఎజనాత్మకతను పెంపొందించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు అంకిత భావంతో పనిచేయాలని ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ పేర్కొన్నారు. సోమవారం 130 - సుభాష్ నగర్ డివిజన్ రాంరెడ్డి నగర్ లో గ్లాండ్ ఫార్మా లిమిటెడ్ ఎండి శ్రీనివాస్ సాదు, మేనేజింగ్ ట్రస్ట్ కె. రఘురామన్ ల సహాయ సహకారాలతో సుమారు 2.00 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన మండల ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ మాట్లాడుతూ చదువుతోనే మనలోని అజ్ఞానం తొలగినవుడే విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, వుప్పాల భాస్కర్, ఎంఈవో హరిశ్చంద్ర, హెడ్ మాస్టర్ కృాఎపాకర్, ఎంఆర్పి రమేష్, నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, దుర్గా రావు, రామ్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వామన్ గుప్తా, కోశాధికారి గోవింద్, పాస్టర్ సత్యనారాయణ, రాజు, శ్రీనివాస్, సీడీ రాజు, బాబు, షేక్ రాజు, చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు.

## గుణగణములు కలవాడు - గుణగణ నాథుడు : కూన శ్రీనివాస్ గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : గుణగణములు కలవాడు గుణగణ నాథుడు అని, ఆధ్యాత్మికత మోక్ష సిద్ధికి వక్రమైన ఆటంకములను అరిషడ్వర్గములను నశింపజేసి, జీవబ్రహ్మైక్య స్థితిని అనుగ్రహించేవాడు వక్రతుండుడు ఆ మహా గణపతి అని కూన శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. సోమవారం గాజులరామారం గ్రామంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని కాంగ్రెస్ నేత, కేకేఎం ట్రస్ట్ చైర్మన్ కూన శ్రీనివాస్ గౌడ్ సందర్శించి, గణనాథునికి ప్రత్యేక వూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ సమితి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ ని శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్ పాల్గొని స్వయంగా భక్తులకు అన్నప్రసాదాన్ని అందించారు. గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, విఘ్నాలన్ని తొలగిపోయి ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని శ్రీనివాస్ గౌడ్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కూన రఘుగౌడ్, యాం సాగర్, స్థానికులు పరశురామ్, రాజు, పవన్ గౌడ్, అనిల్, శ్రీకాంత్ తదితరులు, గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కమిషనర్ సౌజన్యని కలిసిన కాంగ్రెస్ పార్టీ సభ్యులు



నిజాంపేట్ మేజర్ న్యూస్ : నిజాంపేట్ మున్సిపల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సౌజన్యను సోమవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్.ఎం.సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి నవీన్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్ సౌజన్యకు స్వాగతం పలుకుతూ పూల గుచ్చం అందజేసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంగా శ్రీనివాసరావు, రఫియా బేగం,వీరబాబు గౌడ్, అరవింద్ నాయుడు, మధుసూదన్ రెడ్డి, ఏనుగుల మధుసూదన్ రెడ్డి, సామ్రాజ్యలక్ష్మి, కృాఎష్ణంరాజు, లింగాల గంగాధర్, మామిళ్ళపల్లి శ్రీనివాస్ , వరగాని వాసు,కుమార్ యాదవ్, టేకుల ప్రవీణ్, శైలం యాదవ్, మల్లికార్జున్, మౌలెశ్వరరావు, రామచంద్రనాయక్, బాలకృాఎష్ణ, ఈశ్వరమ్మ , రమ, నగీన, ఎర్రోళ్ల విష్ణు, మహేందర్, సన్నీ విజయ్ కుమార్, దేవా, తులసీదాస్, రవీందర్, రమేష్, గోలి శ్రీనివాస్, ప్రశాంత్ రెడ్డి, నారాయణరెడ్డి, ఆదిరెడ్డి, బిక్కన్ షా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## నగర నూతన పోలీస్ కమిషనర్ సి.వి. ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలిపిన పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులు

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నగర నూతన పోలీస్ కమీషనర్‌గా సి.వి.ఆనంద్ సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో పోలీసు అధికారుల సంఘం,సిటీ పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ ప్రతినిధులు,సభ్యులుకల్సి ప్రత్యేకంగా సి.వి. ఆనంద్‌నుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు నల్ల శంకర్‌రెడ్డి,సొసైటీ సెక్రెటరి జి.ఎం.ఎస్.విక్టర్,రత్నాకుమారి,ఆసిఫ్‌ఖాన్,నవీన్‌కుమార్,వినీత్‌లు ప్రత్యేకంగా నూతన కమీషనర్ సి.వి. ఆనంద్‌నుకల్సి పుష్పగుచ్ఛం అందజేసి శుభకాంక్షలు తెలియజేశారు.



## భాగ్యనగర్ టిఎన్‌జిఓ గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీలో ప్రతిష్టించిన వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసిన టి.ఎన్.జి.ఓ.రాష్ట్ర నేతలు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః భాగ్యనగర్ టి.ఎన్.జి.ఓ.గచ్చిబౌలి హౌసింగ్ సొసైటీ తరపున గచ్చిబౌలిలోని సంస్థ కార్యాలయంలో వినాయక చవితిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సోమవారం టి.ఎన్.జి.ఓస్. రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.ఎస్.ముజీబ్‌హుస్సేనీ,రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ కస్తూరి వేంకటేశ్వర్లు,సొసైటీ గౌరవ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణగౌడ్,తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షులు,రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలుక నర్సింహారెడ్డి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్,మేడ్చల్ జిల్లా అధ్యక్షులు రవి ప్రకాష్,హైదరాబాద్ అధ్యక్షులు శ్రీకాంత్,తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గడ్డం జ్ఞానేశ్వర్,బిటిఎన్‌జిఓ గచ్చిబౌలి హౌజింగ్ సొసైటీ కార్యదర్శి జి. మల్లారెడ్డి,ఉపాధ్యక్షులు జి. రాజేశ్వర్‌రావు,కోశాధికారి ఏ. శ్రీనివాస్,డైరెక్టర్స్ ఎస్. ప్రభాకర్‌రెడ్డి,ఎం. శ్రీనివాస్‌రావు,కేశియ నాయక్,శాస్త్రి,వేంకటేష్,ప్రదీప్,ప్రశాంత్‌ఆదాం హుస్సేన్ తదితరులు పాల్గొని వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతితులను వారు ఘనగా సత్కరించారు.

## గణనాధుడి సేవలో గోరెటి వెంకన్న, చేపూరి శంకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం వైదేహినగర్ కాలనీలో ఏర్పాటు చేసిన గణనాధుడి వద్ద శాసనమండలి సభ్యులు గోరెటి వెంకన్న ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణనాధుడి ఆశీర్వాదంతో ప్రజలంతా సుఖ శాంతులతో ఉండాలని, శాంతి సమాజం రావాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సామాజిక కార్యకర్త చేపూరి శంకర్, రాజేష్, రామక్రిష్ణ, రాంచంద్రగౌడ్, చంద్రమౌళిగౌడ్, గోవర్ధన్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, అనిల్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సంక్షేమమే ధ్యేయం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



దుండిగల్ మేజర్ న్యూస్ : అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సంక్షేమ అభివృాఎద్ధికి కృాఎషి చేస్తానని, ఏమైనా సమస్యలుంటే తన దృాఎష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరించేందుకు కృాఎషి చేస్తానని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు పేర్కొన్నారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు కార్యాలయంలో మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండపంలో మట్టి గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణపతి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

# మైనంపల్లి చొరవతో మంచినీటి సరఫరా



ఆల్వాల్, మేజర్ న్యూస్, : ప్రశాంత్ నగర్ ఏరియాలో 400డిఐ నీటి సరఫరా పైప్‌లైన్ తెగిపోవడంతో భరత్ నగర్, సామలలక్ష్మి ఎన్‌క్లేవ్, మల్లికార్జున నగర్, ధరణి ఎన్‌క్లేవ్, ప్రశాంత్ నగర్ కాలనీ ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిచిపోయింది.

దీంతో వారం రోజులుగా నీటి సరఫరా లేకపోవడంతో ఆయా ప్రాంతాల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న

మైనంపల్లి హనుమంత రావు మాజీ ఎమ్మెల్యే మల్కాజిగిరి సంబంధిత అధికారులతో మాట్లాడి నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయడంతో పండుగల సీజన్ కావడంతో ప్రజలకు భారీ ఊరట లభించింది.ప్రశాంత్ నగర్ ఏరియాలో 400డిఐ నీటి సరఫరా పైప్‌లైన్ తెగిపోవడంతో భరత్ నగర్, సామలలక్ష్మి ఎన్‌క్లేవ్, మల్లికార్జున నగర్, ధరణి ఎన్‌క్లేవ్, ప్రశాంత్ నగర్ కాలనీ ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిచిపోయింది.

దీంతో వారం రోజులుగా నీటి సరఫరా లేకపోవడంతో ఆయా ప్రాంతాల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మైనం పల్లి హనుమంత్ అన్న మాజీ ఎమ్మెల్యే మల్కాజిగిరి సంబంధిత అధికారులతో మాట్లాడి నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేయడంతో పండుగల సీజన్ కావడంతో ప్రజలకు భారీ ఊరట లభించింది.నీటి పైప్‌లైన్ మరమ్మతు పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని జలమండలి అధికారులను ఆదేశించారు.నీటి పైప్‌లైన్ మరమ్మతు పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని జలమండలి అధికారులను ఆదేశించారని, అందుకు ఆయా కాలనీ ల వారు ధన్యవాదాలు తెలిపారు.

## హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్ సి.వి ఆనంద్‌కు శుభాకాంక్షల వెల్లువ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :నూతనంగా హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ గా పదవీ స్వీకారం చేసిన ఐపీఎస్, సివి ఆనంద్ కు హైదరాబాద్ నగర పోలీస్ అధికారుల సంఘం సభ్యులుమరియు సిటీ పోలీస్ కో -ఆపరేటివ్ సొసైటీ సభ్యులు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు సొసైటీ సెక్రటరీ నల్లా శంకర్ రెడ్డి, సభ్యులు, జి ఎం ఎస్ విక్టర్, అసిఫ్ ఖాన్ ,నవీన్ కుమార్, రత్నా కుమారి,వినీత్ పాల్గొన్నారు.

## కృష్ణా నగర్‌లో ఘనంగా గణేశ్ చతుర్థి వేడుకలు



సోమాజిగూడ/ మేజర్ న్యూస్: వాడవాడలా ఘనంగా భక్తజన అగ్రేశ్వరుడు లంబోదర వినాయకుడి మండపాలను ఏర్పాటు చేసి భక్తులు ఘనంగా వినాయక చవితి వేడుకలను నిర్వహించారు. శ్రీకృష్ణ నగర్ ఏ బ్లాక్ లోని మార్కెట్ ఏరియా లో వినాయక భక్త ఉత్సవ కమిటీ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన మండపం లో మండప నిర్వాహక కమిటీ ఆధ్వర్యలో మొదటి పూజ ను నిర్వహించారు.అనంతరం భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం లో కమిటీ ప్రధాన కార్యదర్శి అర్. వేణు గోపాల్ , ఉపాధ్యక్షులు డి. శ్యామ్ బాబు ,వి.కనకయ్య గౌడ్, కోశాధికారి ఎస్. గాలయ్య , కాలని వాసులు ప్రసాద్ రాజు ,శాసనాల సురేష్ ,కాలని సంక్షేమ సంఘం అధ్యక్షుడు రామయ్య , న్యాయవాది జీవన్ కుమార్ , మురలీధర్ రెడ్డి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపిన అంబాల నారాయణ గౌడ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ కార్యాలయంలో బి సి కమిషన్ సభ్యురాలుగా పదవి బాధ్యతలు చేపట్టిన బాల లక్ష్మికి గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాలనారాయణ గౌడ్ శు భాకాంక్షలు తెలిపారు . ఈ సందర్భంగా గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు బబ్బురి బిక్షపతి గౌడ్ , మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ పచ్చిమాడ్ల మానస గౌడ్ లతో కలిసి శాలవతో సత్కరించారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ... బాల లక్ష్మి తెలంగాణ ఉద్యమంలో ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ కన్వీనర్ గా రాష్ట్ర ఏర్పాటులో ముందు వరుసలో నిలిచారని కొనియాడారు. భవిష్యత్ లో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.

## అదృశ్యమైన బాలుడి ఆచూకీ లభ్యం



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అదృశ్యమైన బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం ఉదయం 06:30 గంటల సమయములో రాజీవ్ గృహ కల్ప, బాచుపల్లికి చెందిన కిరణ్ సాయి (13) ఇంట్లో తల్లిదండ్రులకు చెప్పకుండా బయటికి వెళ్ళిపోయాడు. ఎంతకీ తిరిగి రాకపోయే సరికి బాలుడి తల్లి కృష్ణవేణి బాచుపల్లి పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేపట్టారు. పోలీసులు 10 గంటల వ్యవదిలో చాకచక్యంగా వ్యవహరించి బాలుడు ఖైరతాబాద్ వినాయకుడి దగ్గర ఉన్నట్లు గుర్తించారు. బాచుపల్లి పిఎస్, ఇన్స్పెక్టర్ రెండు టీమ్ లు ఏర్పాటు చేసి అదృశ్యం అయిన బాలుడిని ట్రేస్ ఔట్ చేసి ఆదివారం రాత్రి తల్లిదండ్రులకు అప్పగించడమైనది. ఈ సందర్భంగా పోలీసుల పని తీరును ప్రదర్శించినందుకు బాచుపల్లి పోలీసు వారిని కూకటపల్లి డివిజన్ ఏసీపీ ప్రశంసించినారు.

## గీతమ్‌లో కాళోజీకి ఘన నివాళి



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: కాళోజీ నారాయణరావు 110వ జయంతిని సోమవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదారాబాద్ లోని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లెఫ్ట్ ఘనంగా నిర్వహించింది. కవిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, తెలంగాణ ప్రజా కవిగా పేరొందిన పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకుంటున్న విషయం విదితమే.గీతమ్ లో నెలకొల్పిన కాళోజీ నారాయణరావు విగ్రహానికి గీతం హైదారాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆంగ్ల అధ్యాపకుడు ప్రొఫెసర్ డీ.ఆర్.పీ.చంద్రశేఖర్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు ఘన నివాళులు అర్పించారు. కాళోజీ సగటు మానవుల సంక్షేమం కోసం తన జీవితాంతం కృషి చేశారంటూ, ఆయన మానవీయ సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

## ఫ్యాన్సీ డ్రెస్‌లో అలరించిన చిన్నారులు




వెంగళరావునగర్, మేజర్‌న్యూస్: గణేశ్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రాజీవ్‌నగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేశ్ మండపం వద్ద కాలనీలోని చిన్నారులకు ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు భారతమాత, దేశ భక్తులు, దేవతా మూర్తుల వేషధారణలో పోటీల్లో పాల్గొని అందరినీ అలరించారు. విజేతలకు కాలనీ జనరల్ సెక్రటరీ చంద్రశేఖర్‌రెడ్డి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు కిలారి మనోహర్, సత్యనారాయణ, హేమ, లక్ష్మి, చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక పూజలు




హఫీజ్ పెట్ ,మేజర్ న్యూస్ : గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ హఫీజ్ పెట్ డివిజన్ లో ఏర్పాటు చేసిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ గణనాథుని ఆశీస్సులు ప్రతిఒక్కరిపై ఉండాలని, అష్టైశ్వర్యాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణనాథుని వేడుకునట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ ,ఎర్రగుడ్ల శ్రీనివాస యాదవ్, వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, బాబు గౌడ్, అవినాష్ గౌడ్, అరవింద్ గౌడ్, అన్వేష్ గౌడ్, బన్నీ గౌడ్, లక్కీ గౌడ్, ప్రణవ్ గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## సివరేజ్, వాటర్ పైప్ లైన్ పనులను వెంటనే ప్రారంభించాలి : పోతుల వినోద్ యాదవ్



మౌలాలి, మేజర్ న్యూస్: వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని మౌలాలి డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో పెండింగ్‌లో ఉన్న సివరేజ్, వాటర్ పైప్ లైన్ పనులను వెంటనే ప్రారంభించాలని మౌలాలి డివిజన్ అధ్యక్షుడు పోతుల వినోద్ యాదవ్ కోరారు. సోమవారం మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు ఆయన , కాంగ్రెస్ నాయకులు, కాలనీ వాసులతో కలిసి జలమండలి జీఎం ఆశోక్ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వినోద్ యాదవ్ మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో సివరేజ్, వాటర్ పైప్ లైన్ పనులు చేపట్టక పోవడంతో ఆయా సమస్యలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యను తాము ఈరోజు మైనంపల్లి హన్మంతరావు దృష్టికి తీసుకుని వెళ్ళగా, ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడారని తెలిపారు. తమ వినతికి జీఎం సానుకూలంగా స్పందించారని, త్వరలో ఈ పనులు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఫరూక్, మందభాస్కర్, వెంకటేష్, షకీల్,ఫైజల్, కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# బొజ్జ గణపయ్యకు పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరుల ప్రత్యేక పూజలు



హైదరాబాద్ మేజర్ న్యూస్ : పటాన్ చెరువు లోని గౌతంనగర్ కాలనీలోని వినాయక మండపన్ని అత్యంత సుందరంగా, ఆధ్యాత్మికత వైపు చూపును బంధించేలా మరియు శ్రీ గణ నాథుని సంకీర్థలను పెద్దలను కాకుండా చిన్నారులను ఆకర్షించే విధంగా చేశారు. అలాగే మన భారత దేశం మరియు సాంకృతి సంప్రదాయాలను ఆచరణలో ఉండే విధంగా మనల్ని చూసి ఇతర దేశాలు గౌరవించే విధంగా నుదిటి మీద కుంకుమ బొట్టు, వస్త్ర దర్ణలో కూడా ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నెల అలాగే పెద్దలను వేద పండితులను గౌరవాన్ని కపడే బాధ్యత ఉండాలి అని హైదరాబాద్ కు చెందిన యువ పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరులు చిట్ల కుందన్, కార్తీక్ ముదిరాజ్ అన్నారు. ఈ సందర్భంగా శ్రీ గణపయ్య స్వామి నవరాత్రి ఉత్సవాలు మండపాల వద్ద శ్రీ విఘ్నేశ్వర స్వామికి పెన్సిల్ ఆర్టిస్ట్ సోదరుల కుటుంబంతో సహా పూజలు ఘనంగా నిర్వహించారు. పూజలలో ఆధ్యాత్మికత శోబా సంతరించుకుంది భక్తుల అందరు కలిసి స్వామివారిని మూర్తిని ప్రతిష్టించి ఏకదంతున్ని నామా జపంతో ఆర్తి, అభిషేకాలు అర్చనలు ధూపదీప నైవేద్యాలతో పూజించారు.

# మద్యం మత్తులో యాచకుని హత్య





మెదక్ ప్రతినిధి మేజర్ న్యూస్ : మద్యం మత్తులో గ్రామంలో జల్సాగా తిరిగే వ్యక్తులు యాచకున్ని విచక్షణారహితంగా కొట్టిపడేశారు వారి దెబ్బలు తాళలేక ఆ అభాగ్యుడు ప్రాణాలు వదిలేశాడు ఈ దురదృష్టకర సంఘటన ఆలస్యంగా సోమవారం వెలుగు చూసింది పోలీసుల కథనం ప్రకారం మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గోమారం గ్రామంలో ఓ వ్యక్తి యాచిస్తూ దొరికిన రోజు తింటూ గ్రామంలోని కలియ తిరిగేవాడు ఈ క్రమంలో గ్రామంలో కొన్ని దొంగతనాలు జరిగినవి గ్రామానికి చెందిన మణికంఠ గౌడ్ జి తిరుపతిరెడ్డి అనే వ్యక్తులు సెప్టెంబర్ 4వ తేదీన మద్యం సేవించి గ్రామంలో తిరుగుతున్నారు వీరికి బస్టాండ్ వద్ద ఆ యాచకుడు కనిపించాడు మద్యం మత్తులో ఉన్న వారు అతన్ని బండిపై ఎక్కించుకొని వేరే చోటకు తీసుకెళ్లి దొంగతనాలకు పాల్పడింది నీవే అంటూ చితకబాదారు అంతటితో ఆగకుండా బస్టాండ్ వద్దకు మళ్ళీ తీసుకెళ్లి కొట్టి అక్కడ పడవేసి వెళ్లిపోయారు వారి దెబ్బలు తాళలేక తెల్లవారిలోపు దెబ్బలు తిన్న వ్యక్తి మృతి చెందాడు ఉదయం గ్రామస్తుల ద్వారా సమాచారం తెలుసుకున్న పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు కొద్ది రోజుల తర్వాత గ్రామంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలించగా యాచకుని తిరుపతి రెడ్డి మణికంఠ గోల్డ్ కొడుతున్న సంఘటన రికార్డు అయింది దీంతో సమాచారం తెలుసుకున్న పోలీసులు విచారణ జరిపి మణికంఠ గౌడ్ తిరుపతి రెడ్డిలను అదుపులోకి తీసుకున్నారు వారిని విచారించగా నేరమంగీకరించినట్లు తెలిపారు వారిని సోమవారం రిమాండ్కు తరలించారు.

# సకల దేవతలకు అధిపతి గణపతి



కొల్చారం మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా కొల్చారం మండలం కొల్చారంలో ఛత్రపతి శివాజీ యూత్ గణేశునికి ఘనంగా పూజలు చేయడం జరిగింది గణపతి సకల దేవతలకు అధిపతి సకల కార్యాలను నిర్విఘ్నంగా సగాలంటే ఆ విఘ్నేశ్వరుని అనుగ్రహం తప్పనిసరిగా కావాల్సిందే గణపతి నామస్మరణలో సకల కార్యాలు శుభకార్యాలు ఏదైనా అవంతరాలు లేకుండా సుఖవంతం అవుతుందని ఒక గట్టి నమ్మకం అందుకే ప్రతి మొదటి పూజలో మొదటిసారిగా ఆ విఘ్నేశ్వరుని పూజతో మొదలవుతుంది ప్రతి సంవత్సరం వినాయకుని పూజలో పాల్గొంటారు ప్రతి సంవత్సరం ప్రతి ఊర్లో వాడల్లో వినాయకుని ప్రతిమలు ఏర్పాటు చేసి ఘనంగా మండపాలు ఏర్పర్చి ఆ వినాయకుని పూజలు చేస్తుంటారు కొల్చారంలోని శివాజీ గణేష్ వద్ద పూజలు ఘనంగా నిర్వహించారు ఈ పూజలో తిమ్మన్నగారి సాకేత్ తిమ్మన గారి పుష్పలత సాహితి ఘనంగా ఆ వినాయకునికి పూజలు చేసి తమ కోరికలు నెరవేర్చాలని వేడుకొన్నారు పూజ అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది ఈ కార్యక్రమంలో ముత్యం అఖిల్ పెట్టారి సాయి ధీక్షిత్ పూజలో యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలి

**మెదక్ జిల్లా అధ్యక్షుడు సంగయ్య**



పాపన్నపేట మేజర్ న్యూస్: రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల %ఛాఖీ% పార్టీ ఫైనల్స్, లోన్లు, మెడికల్ బిల్లులు, సరెండర్ లీవ్ ల బిల్లులు వెంటనే చెల్లించాలని టీపీటీఎఫ్ మెదక్ జిల్లా శాఖ అధ్యక్షులు సంగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్. ఆయన మాట్లాడుతూ డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేసి విద్యావ్యవస్థను బలోపేతం చేయాలని, పెండింగ్ లో ఉన్న నాలుగు డి ఏ లను వెంటనే ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ యాదగిరి, రాష్ట్ర కౌన్సిలర్ హీరాలాల్, కొత్తపల్లి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సురేందర్ గౌడ్, నాగసానిపల్లి ప్రధాన ఉపాధ్యాయులు రామ్ కిషన్, జిల్లా ఉపాధ్యక్షులు గోపాల్, నజీరుద్దీన్, మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాలరాజు ,రమేష్ జిల్లా నాయకులు విక్రమ్ గౌడ్, సుబ్బారావు, అనిల్ కుమార్ లు పాల్గొన్నారు.

# లక్ష్మీ నగర్ లో శిథిలావస్థకు చేరిన ఇండ్లు



జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ పరిధిలో గత కొన్ని రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు స్థానిక లక్ష్మీ నగర్ లో పలు ఇండ్లు పూర్తిగా శిధిలావస్థకు చేరాయి. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయాందోళన స్థానికుల్లో నెలకొంది.30 సంవత్సరాల పురాతన ఇల్లు పెచ్చులూడిపోయి శిధిలావస్థకు చేరింది. ఇంటి నంబర్ 12-68 ఈ ఇంట్లో నాలుగు కుటుంబాలు ఉన్నాయి. శిధిలావస్థకు చేరిన ఇండ్ల చుట్టుపక్కల వ్యక్తులు ఇవి ఎప్పుడు కూలిపోతాయని భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తక్షణమే స్పందించి తగువిధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కాగా లక్ష్మీ నగర్లో శిథిలావస్థకు చేరిన ఇండ్లు చాలానే ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు.

# రేషన్ షాపులో బియ్యం శాంపిల్స్ సేకరణ



అల్లాదుర్గం, మేజర్ న్యూస్: రాంపూర్ రేషన్ షాపు లో నాసిరకం బియ్యం పంపిణీపై సోమవారం సూర్య దిన పత్రికలలో వచ్చిన కథనానికి స్పందించిన జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి క్వాలిటీ కంట్రోల్ టెక్నికల్ అసిస్టెంట్ ప్రశాంత్ సోమవారం రేషన్ దుకాణాన్ని సందర్శించి బియ్యం శాంపిల్ సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు బియ్యం శాంపిల్స్ తీసుకుని ల్యాబ్ కి తీసుకెళ్లి నూకలు, తౌడు శాతాన్ని పరీక్షించి ఉన్నతాధికారులకు తెలియజేసి, వారి సూచన మేరకే తదుపరి నిర్ణయం ఉంటుందని తెలిపారు. ఆయన వెంట పెద్ద శంకరంపేట గోదాం ఇంచార్జ్ దత్తు రెడ్డి ఉన్నారు.

# నగర్ మహారాజ్ శంకరి భారతి మహారాజుని సన్మానించిన ఎమ్మెల్యే



నారాయణఖేడ్ సూర్య మేజర్ న్యూస్ నారాయణఖేడ్ నియోజకవర్గం పట్టణంలోని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి నివాసంలో సోమవారం మహారాజు వారి స్వగృహానికి రావడం జరిగింది ఈ సందర్భంగా నగర్ మహారాజ్ శంకరి భారతి మహారాజ్ నీ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్లోళ్ల సుధాకర్ రెడ్డి మహారాజ్ ని సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో గుండేరావు సంగారెడ్డి అంజిరెడ్డి హరిలాల్ శ్రీనివాస్ రెడ్డి కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

IN THE COURT OF THE HON'BLE I ADDL JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJ-GIRI DISTRICT AT L B NAGAR

0.S No.214 of 2024

BETWEEN:-

Mrs. Veena Jain Rep by Mr. N Vimal Kumar Jain ....Plaintiff

And

Mr. Ravula Satyanarayana Goud and others ....Defendants

To

Mr. Adusumilli Krishna Mohan S/o Sri Adusumilli Mohanrama dass Age about 44 years, Occ: Business R/o H No.8-90, Insapur X Road, Patancheruvu Mandal, Medak District-502307

(Defendant No.2)

Whereas the above mentioned Plaintiff has instituted a Suit against you for foreclosure and sale of Mortgage Property and cancellation of Reconveyance Deed and the summons sent to you through the Court returned unserved. Therefore please take notice that the above suit stands posted to 26-09-2024 for your appearance. If you fail to appear at 10:30 am on 26-09-2024 either in person or through an advocate the matter will be decided in your absence.

(BY ORDER OF THE COURT)

PRANAY KUMAR JAIN, *LL.B*

Advocate

Off: 3-4-218, Kachiguda, Hyderabad,

Mobile : 09396537756.

# కంగ్టిలో అంగరంగ వైభవంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



కంగ్టి మేజర్ న్యూస్:కంగ్టి పరిధిలో గణేష్ నవరాత్రుల సందర్భంగా పలు కాలనీలో పెద్ద ఎత్తున గణనాథులను ప్రతిష్టించారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు అంగరంగ వైభవంగా మండపాలను తయారుచేసి వివిధ రూపాలలో గణనాథులను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రెండవ రోజు జరిగిన పూజల్లో ఆయా పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథులుగా పాల్గొని గణనాథుని దర్శించుకున్నారు. కంగ్టి వ్యాప్తంగా ఎక్కడ చూసినా గణనాధుల సందడే నెలకొంది. గల్లీ గల్లీ లో గణనాధుల ప్రతిమలే కొలువు తీరాయి కృష్ణ గణేష్ మండలి లో గణనాథుడి సేవలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు కంగ్టి లో కృష్ణ గణేష్ మండలి వినాయకుడు స్పెషల్ ఎట్రాక్షన్ గా నిలిచాడు.మండపాల వద్ద చిన్నలు, పెద్దలు, పిల్లలు మహిళలు సందడి చేస్తూ కనిపించారు.